ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం

- పాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధించిన ప్రభుత్వ ఉత్తర్వులు దగ్ధం
- వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవని ఏఐఎస్ఎఫ్ హెచ్చరిక

విశాలాంధ్ర-బెలగాం : విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు మరియు ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ తీవ్రంగా ఖండించారు. పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద ఉత్తర్వులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యా రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని. ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్యని ఆరోపించారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలన్నీ కూటమి ప్రభుత్వ నాయకులవేనని శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం ఈ పాఠశాలల ఫీజుల దోపిడీని పుస్తకాలను అధిక ధరలు అమ్ముకోవడానికీ, విద్యను వ్యాపారం చేసుకోవడానికి వారి మేలుకోసమే ఉత్తర్వులని అన్నారు. విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు మరియు బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయని రవికుమార్ పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ, తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు. ఈ నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలను అణచివేయడమే లక్ష్యంగా ఉన్న ఈ ఉత్తర్వులు ఆమోదయోగ్యమయ్యే ప్రకారం లేవని. అన్ని ప్రజాస్వామ్యవాద శక్తులు ఈ దుర్నీతికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వికాస్, చరణ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

గుచ్చిమిలో సూర్య పెట్రోల్ బంక్ ప్రారంభం

విశాలాంధ్ర-సీతానగరం : పార్వతీపురం సీతానగరం రాష్ట్రీయరహదారిలో గుచ్చిమి దగ్గరలో ఆదివారంనాడు సూర్యఫ్యూయల్ స్టేషన్ (పెట్రోల్ బంకు) ను సేల్స్ మేనేజర్ అన్విత ఎందూరి, తల్లి పారసాన రాములమ్మలు (శ్రీకాకుళం) రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు .యాజమాన్యం పారసాన విజయకుమారి, సూర్యనారాయణ, కుటుంబసభ్యులు శ్రావ్య, కావ్య, సాయి చైతన్యలు హాజరైనవారందరికీ స్వాగతం పలికారు. రాష్ట్రీయ రహదారి ప్రక్కన ఈప్రాంతంలో పెట్రోల్ బంక్ వ్యాపారం పెట్టడం శుభపరిణామమని,బాగా జరగాలని వారంతా ఆకాంక్షించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, వినియోగదారులు, వాహనదారులు, అభిమానులు, బంధు మిత్రులు, ఎల్ఐసి ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని వ్యాపారము అభివృద్ధి చెందాలని ఆశిస్తూ అందజేశారు. ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులు పారసాన గౌరీశంకరరావు, ఐ రవణమ్మ, జి సంగీత,జి పైడిరాజు, జి శశికళ, కిషోర్ కుమార్, రమేష్ కుమార్, మిత్రులు మీసాల రవికుమార్, చందు, గుచ్చిమినాయకులు మర్రాపు ధనం, చెల్లారపు జగదీష్, బూరాడ చిరంజీవి, మరిశర్ల సంజీవి నాయుడు, రెడ్డి వెంకట రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలు దేశ మూలరాశులు, నిలువెత్తు నీతి రాశులు : మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు: ఆదివాసీలు ఈ దేశ మూలరాశులు, నిలువెత్తు నీతి రాశులని గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఆదివారం గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సాలూరు పట్టణం లో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సంబరాలలో ముఖ్య అతిధిగా మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. ముందుగా నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన గిరిజనులతో కలిసి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం కూడలినుండి షల్జిపేట కమ్యూనిటీ హాల్ వరకు ర్యాలీగా చేరుకున్నారు.గిరిజన సాంప్రదాయ వాయిద్యాలతో పాటు గిరిజన వేషధారణ తో పలువురు గిరిజనులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు చేసిన థింసా నృత్యాలు ఆకట్టుకున్నాయి.గిరిజన మహిళలతోకలిసి మంత్రి సంధ్యారాణి థింసా నృత్యం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ గిరిజన ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు,సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించే భాధ్యత మనందరిపై ఉందన్నారు. మనందరం ఆచరిస్తున్న కట్టు,బొట్టు,స్త్రీ స్వేచ్ఛ మెదలగునవి ఆధునిక ప్రపంచానికి పరిచయం చేసింది ఆదివాసీలే,ఆదివాసిల నుండి ఆధునిక నాగరిక సమాజం ఎంతో నేర్చుకుందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, గ్రామాలలో మౌళికవసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. గిరిశిఖర గ్రామాల నుండి డోలీ మోతలు లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పించిందన్నారు. అందుకోసం 1300 కోట్లతో గిరిశిఖర గ్రామాలకు సురక్షిత రహదారిని నిర్మిస్తున్నామన్నారు. ఆగస్టు 15వ తేదీన గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ చేపడతామన్నారు.గిరిజన ఉద్యోగులు పి4 విధానం లో భాగంగా నిరుపేద గిరిజన కుటుంబాలను దత్తత తీసుకొని వారి అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. అలాగే సాలూరు పట్టణం లో నిర్మాణం లో ఉన్న 100 పడకల ఆసుపత్రికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చానన్నారు.మరో రెండు లేదా మూడు నెలల్లో ఆసుపత్రి నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధం అవుతుందన్నారు. 100 పడకల ఆసుపత్రి కార్పొరేట్ ఆసుపత్రిని తలపించే విధంగా అత్యాధునిక వైద్య పరికరాలతో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు మంచాల వెంకటరమణ, మంచాల పారమ్మ, సన్యాసిరావు, ప్రకాషరావుతో పాటు పెద్ద ఎత్తున గిరిజనులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాల దత్తత స్వచ్ఛందమే : కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలోని బంగారు కుటుంబాల దత్తత స్వచ్ఛందమేనని, మార్గదర్శిల అభీష్టమే తుది నిర్ణయమని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. పీ4 కింద బంగారు కుటుంబాల దత్తతపై జిల్లా అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆదివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు కుటుంబాల దత్తతపై ఎటువంటి ఒత్తిడి ఉండబోదని, ఇష్టపూర్వకంగా ముందుకు వచ్చిన వారినే మార్గదర్శిగా ఎంపిక చేయడం జరుగుతుందని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. మార్గదర్శిల ఎంపికకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసిందని, దాన్ని తూ.చ పాటించాలని హితవు పలికారు. ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వేత్తలు ఇలా అన్ని వర్గాల్లోని వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దత్తత తీసుకోవచ్చని పిలుపునిచ్చారు. ఒక్కొక్కరూ ఒక కుటుంబాన్నే కాకుండా పలు కుటుంబాలను లేదా గ్రామాలను కూడా దత్తత తీసుకోవచ్చని తెలిపారు. బంగారు కుటుంబాలకు ఆర్థికంగా లేదా ఇతర సహాయ సహకారాలను అందించి మార్గదర్శి ఆదుకోవచ్చని, ఈ విషయాన్ని వివరించి మార్గదర్శిల పేర్లను పీ4 నందు నమోదు చేయాలని అన్నారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని, కావున జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను ఈ నెల 10లోగా సాధించాలని అధికారులను ఆదేశించారు. దత్తత తీసుకోబోయే మార్గదర్శిలకు చాలావరకు సందేహాలు ఉంటాయని, వాటిని నివృత్తి చేసి, ఇష్టపూర్వకంగా ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. ఈ ఎంపిక ప్రక్రియలో అధికారులపై ఎటువంటి ఒత్తిడి ఉండబోదని, మానవతా దృక్పథంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా ఉత్తేజపరచడమే అధికారుల లక్ష్యమని కలెక్టర్ వివరించారు. ఈచరవాణి సమావేశంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ధరణి సేవలకు గుర్తింపు

కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలోని పెదబొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలుగా విధులు నిర్వహిస్తున్న డా. ధరణి సేవలు ప్రభుత్వం గుర్తించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. వైద్య రంగంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు విశేష సేవలు అందించి, రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించడంతో ప్రభుత్వం ఆమె యొక్క సేవను గుర్తించి అభినందించడం ఎంతో స్ఫూర్తిదాయకం. ఐటిడిఎ ఆధ్వర్యంలో జరిగిన సాస్ కార్యక్రమంలో వైద్యురాలి సేవను గుర్తించి జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఓ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. నీతి ఆయోగ్ సూచనల మేరకు 12 కీలక అంశాల్లో విశేష సేవలు అందించిన వారి యొక్క ప్రతిభను గుర్తించారు. ఇందులో భాగంగా వైద్య విభాగానికి సంబంధించి డా. ధరణికు గుర్తింపు లభించడం గమనార్హం. జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేందుకు ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగులు విశేష సేవలు అందిస్తున్నారని ఈ సందర్భంగా కలెక్టర్ శ్యాంప్రసాద్ గుర్తు చేశారు. గత అనేక ఏళ్లుగా పెదబొండపల్లి పిహెచ్సీలో వైద్యురాలిగా విధులు నిర్వహిస్తూ డా. ధరణి ప్రజలకు విశేష సేవలు అందిస్తూ, ఆసుపత్రిలో ప్రసవాలు గర్భిణీల్లో రక్తహీనత నిర్మూలన బాల్యవివాహాలను అడ్డుకోవడం తదితర రంగాల్లో తనదైన శైలిలో ముందుకు సాగారు. చిత్తశుద్ధిగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వం నుంచి గుర్తింపు పొంది, ప్రశంసా పత్రం అందుకోవడంతో పిహెచ్సీ వర్గాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి చేతులమీదుగా సువర్ణముఖి జలాశయం నీటి విడుదల

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో ఆదివారం మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెంగళరాయసాగరం జలాశయం నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. వెంగళరాయసాగరం సాలూరు మండలం లక్ష్మీపురం గ్రామ సమీపంలో నిర్మించబడిన ప్రాజెక్ట్ సువర్ణముఖి నదిపైన నీటి నిల్వ సామర్థ్యం 1.683 టి.యం.సి కాగా, 24,700 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తుంది.

ఆయకట్టు వివరాలు : మొఖం మండలం: 14,798 ఎకరాలు, **బొబ్బిలి మండలం :** 6,178 ఎకరాలు, **సీతానగరం మండలం:** 3,724 ఎకరాలు, ప్రస్తుతం కుడి ప్రధాన కాలువ ద్వారా 306 క్యూసెక్కులు (16,150 ఎకరాలు) మరియు ఎడమ విధాన కాలువ ద్వారా 193 క్యూసెక్కులు (8,550 ఎకరాలు) నీరు అందించబడుతోంది. ప్రస్తుతం జలాశయంలో 1.50 / 1.63 టి.యం.సి (100%) నీరు ఉంది. మంత్రివర్యులు తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగిస్తే ఈ ఖరీఫ్ సీజన్ పంటలకు సమృద్ధిగా సరిపోతుందని, లేకపోతే పంటల చివరి దశలో నీటి కొరత తలెత్తవచ్చని హెచ్చరించారు.

ప్రభుత్వ నిధులు & పనులు : 2024-25లో ఎస్‌డిఎఫ్ (విపత్తు ఉపశమన నిధులు) కింద రూ.126.83 లక్షలతో 24 పనులు2025-26లో కాలువల నిర్వహణ ఓ&ఎం కింద రూ.72.94 లక్షలతో 18 పనులు మంజూరయ్యాయి. ప్రధాన కాలువలు, ఉపకాలువలలో పిచ్చి మొక్కలు, పూడికలు తొలగింపు పూర్తయింది.38.545 కి.మీ లైనింగ్‌లో 7.00 కి.మీ పూర్తివెంగళరాయ సాగర్ అభివృద్ధి పనులకు మొత్తం 263.27 లక్షలు మంజూరు చేసామని మంత్రివర్యులు తెలిపారు. ఈ పనులు పూర్తయితే మొత్తం 24,700 ఎకరాలకు మక్కువ, బొబ్బిలి, సీతానగరం మండలాల చివరి భూముల వరకు నీరు చేరుతుంది. రైతులు ఈ పనులకు సహకరించాలని మంత్రివర్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మక్కువ మండల అధ్యక్షులు గుల్ల వేణుగోపాల్ నాయుడు డాక్టర్ మల్లేశ్వరరావు దాసరి కేశవరావు గొంగాడ భూషణ్ రావు టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

విశాలాంధ్ర-వీరఘట్టం : మండలంలోని రేగులపాడు గ్రామంలో గ్రామ ప్రజలకు స్థానిక ఎస్సై జి కళాధర్ ప్రజలకు సైబర్ నేరాలు అవగాహన కల్పించారు, ఎవరి మొబైల్ ఫోన్ కైనా అనుమానాస్పద నెంబర్ నుండి ఫోన్ వచ్చినచో తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎవరైనా మీ ఫోన్ చేసి ఓటిపి అడిగితే చెప్పవద్దని తెలియని నెంబర్ నుండి ఫోన్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని లేదంటే మీ నగదు ఖాళీ అవుతుందని అప్రమత్తంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా ప్రయాణించేటప్పుడు హెల్మెంట్ ధరించాలని రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ఎవరైనా నియమాలు పాటించకుండా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని తెలిపారు, కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

ఇసుక, మట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే నాధుడే లేరా...

- మండలంలో కొత్త పందా ఇసుకతో పాటు మట్టి కూడా అక్రమ డంప్‌లు
- పిర్యాదు చేసినా పట్టించుకోని అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-ఎటపాక : అల్లూరి సీతారామరాజు ఎటపాక మండలంలో ఇసుక, మట్టి అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతోంది. ఆంధ్ర సరిహద్దు గ్రామాలైన ఎటపాక గుండాల, పురుషోత్తపట్నం చింతలగూడెం, గుండె వారి గూడెం గ్రామాల నుంచి తెలంగాణ ప్రాంతమైన భద్రాచలంకి ప్రతిరోజు రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ రవాణా జరుగుతూనే ఉంది. ఇసుకతో పాటు మట్టి కూడా అక్రమంగా ప్రైవేటు వ్యక్తులకు చెందిన వ్యవసాయ భూముల్లో డంప్ చేసి తెలంగాణ ప్రాంతం భద్రాచలంలో బహులంతస్తులు నిర్మాణాల కొరకు ఇసుక, మట్టిని ఆంధ్ర ప్రాంతం నుండి మైనింగ్ పేసా చట్టాలను తుంగలో తొక్కి తరలిస్తూ ఉన్నారు. మండలవాసులు ఎవరైనా తాసిల్దార్ని సంప్రదించి ఇసుక, మట్టి కావాలంటే వారిని కార్యాలయాల చుట్టూ తిప్పించుకొని దరఖాస్తులు పెట్టించి రూల్స్ చెప్పే అధికారులు అక్రమార్కులకు మాత్రం మైనింగ్, పెసా, చట్టాలను చుట్టంగా మారుస్తు చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు ఉతమిస్తూ ఉన్నారు. ఈ విషయం పై ఈ మధ్యకాలంలో కొంతమంది ప్రజానికం, పెసా కమిటీలు చింతూరు ఐటిడిఎ పీవో వారికీ మట్టి, ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని పిర్యాదుదారులు వాపోతున్నారు. ఇకనైన ఎటపాక మండలంలో గిరిజన గ్రామాల్లో మైనింగ్, పేసా చట్టాలను పటిష్టంగా అమలుపరిచి సహజ వనరులను పరిరక్షించాలని అక్రమ రవాణా దారులపై చట్టపరమైనటు వంటి కఠిన చర్యలు తీసుకోవాలని పలు మండల ప్రజలు కోరుచున్నారు.

200 మంది కూలీలకు రైన్ కోట్లు వితరణ

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండల కేంద్రంలోగల శ్రీసత్యసాయి భక్తులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు శ్రీ సత్యసాయి సేవాసమితి కన్వీనర్ కోలక నాగరాజు ఆధ్వర్యంలో 200 మంది కూలీలకు రైతులకు రైన్ కోట్లు పంపిణి చేశారు అలమండ జియ్యమ్మ వలస పంచాయతీలలో వరి నాట్లు నాటుతున్న కూలీల వద్దకు పొలాల గట్లపై వెళ్లి పంపిణి కార్యక్రమం చేశారు. దీనితోపాటు సత్య సాయి బాబా ప్రసాదం ఫోటోలు కూడా వారికి అందజేశారు ప్రతి ఒక్కరూ సేవాభావంతో ఉండాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలోజె ఎస్ మోహన్ బొమ్మిక పంచాయతీ నుండి బడే వెంకటనాయుడు జియ్యమ్మ వలస ప్రశాంతి మందిర సాయి భక్తులు పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షులుగా అనంతమోహన్ ఏకగ్రీవం

విశాలాంధ్ర-రంపచోడవరం : రంపచోడవరం టీడీపీ మండల అధ్యక్షులుగా పెంటపాటి అనంత మోహన్ ఏకగ్రీవం ఎన్నికయ్యారు. రంపచోడవరంలో దాదాపు ముప్పై సంవత్సరాలుగా టీడీపీలో కీలక కార్యకర్తగా పనిచేశారు. ఆయన ఎన్నిక పట్ల రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి, మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబు రమేష్, జీసీసీ డైరెక్టర్ గొర్లె సునీత, ఏ మ్ సి వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, మాజీ మండల అధ్యక్షులు అడబాల బాపిరాజు, వై నిరంజని దేవి కార్యకర్తలు సత్య, పెంటమ్మ అభినందనలు తెలిపారు.

యూరియా కొరతపై నేడు కలెక్టర్‌కు వైసీపీ వినతి

విశాలాంధ్ర-పార్వతీపురం :జిల్లాలో యూరియా కొరత కారణంగారాష్ట్ర జిల్లాల్లో రైతాంగంఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి వైఎస్సార్సీపి జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు సోమవారం నాడు వినతి పత్రాన్ని అందించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీతో పాటు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు పాల్గొంటారని తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి

విశాలాంధ్ర-అడ్డతీగల : అడ్డతీగల మండలం గొండోలు వద్ద బైక్ ఢీకొన్న ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. గుండెలు బ్రిడ్జి వద్ద రోడ్డుపై నిలుచున్న బేలేం రామయమ్మ (53) అనే మహిళను బైక్‌పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందిందని గుంటూరు గ్రామస్తులు తెలిపారు. మృతదేహాన్ని అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని వినోద్ తెలిపారు.

రౌరింతాడ గ్రామస్తుల నీటి సమస్య పరిష్కరించండి

నీటిపారుదల శాఖ అధికారులకు విన్నవించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-చింతపల్లి : విద్యుత్ పనులు పూర్తిచేసి రౌరింతాడ గ్రామస్తులకు నీటి సమస్య పరిష్కరించాలని జనసేన పార్టీ నాయకులు సుర్ల వీరేంద్ర కుమార్, గాజుల శ్రీనివాస్, కొర్ర కృష్ణ అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ మండలంలోని కొమ్మంగి పంచాయతీ రౌరింతాడ గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా ఏర్పాటు చేసిన బోరు, వాటర్ ట్యాంక్ పూర్తయినప్పటికీ ఎలక్ట్రికల్ పనులు పూర్తి కాకపోవడం వల్ల అందుబాటులోకి రాక నీళ్ల కోసం గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈసమస్యను ఆ పంచాయతీ జనసేన నాయకులు పోటుకూరి.జయరాజు, బడిమెల కృష్ణారావు లు తమ దృష్టికి తీసుకురావడంతో వారితో కలిసి గ్రామీణ నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. కరుణ, జేఈ స్వర్ణలత లను కలిసి సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. స్పందించిన అధికారులు సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలి

సీపీఐ మండల కార్యదర్శి సింహాచలం

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : మధ్యాహ్న భోజన కార్మికులకు పనికి తగ్గ వేతనాలు పెంచాలని సిపిఐ మండల కార్యదర్శి కె.సింహాచలం డిమాండ్ చేశారు. మండలంలోని తూటంగి పంచాయితీ మజ్జిపూట్ గ్రామ పాఠశాలలో శనివారం ఆయన సందర్శించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వాలు మారిన మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు మాత్రం పెంచడం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు చాలీచాలని ఇచ్చే వేతనం కూడా సకాలంలో చెల్లించకపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంపై కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 20వేల రూపాయలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

కానిస్టేబుల్ నియామకాల్లో మెరిసిన యువత

ఒకే గ్రామంలో ముగ్గురు ఎంపిక

విశాలాంధ్ర-చింతూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల్లో చింతూరు మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన ముగ్గురు అభ్యర్థులు ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన పందా కళ్యాణ్, పాయం వెంకటేశ్, గొర్రె నరేంద్ర కానిస్టేబుల్స్ గా అర్హత సాధించారు. ఓకే గ్రామం నుండి ముగ్గురు ఉద్యోగాలు సాధించడంపట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉద్యోగస్తులు మరియు యువకులు అందరూ వారికి అభినందించారు. ఇప్పటికే ఆ గ్రామంలో ఐదుగురు పోలీసు కానిస్టేబులు ఉండగా మరో ముగ్గురు ఎంపిక అవ్వడంతో గ్రామస్తులు చాలా ఆనంద వ్యక్తం చేశారు.

సామాజిక పెన్షన్ పథకం ద్వారా వితంతువులు, వృద్ధులకు ఆర్థిక భరోసా

విశాలాంధ్ర-చింతపల్లి : నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు, కొత్తపాలెం సర్పంచ్ వనగల సోమరత్నం అన్నారు. కొత్తపాలెం పంచాయతీ పరిధిలో నూతనంగా మంజూరైన నాలుగు స్పౌజ్ పెన్షన్లను బిజెపి మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ, వైకాపా నాయకుడు వనగల బెన్నీబాబు, ఇతర కూటమి నాయకులు చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ పథకం వృద్ధులు, వితంతువులకు ఆర్థిక భరోసా అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజబాబు, కొత్తపాలెం సచివాలయం 1 & 2 సిబ్బంది, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

సొంత ఖర్చులు, శ్రమదానంతో పాఠశాల భవనానికి నూతన రూపు

- సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి పాఠం చెప్పిన గ్రామస్తులు
- శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనానికి గ్రామస్తుల శ్రమదానంతో మరమ్మతులు నిర్వహణ

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలోని భీమసింగి గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దుస్థితిపై గ్రామస్థులు కేవలం మాటలకే పరిమితం కాలేదు. సుమారు 35 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ పాఠశాల భవన పైకప్పు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో, ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో తమ పిల్లల భవిష్యత్తు, భద్రత ముప్పులో పడుతున్నాయని గ్రహించిన గ్రామస్థులు, అధికారుల సహాయం కోసం ఎదురుచూడకుండా గొప్ప నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పట్టిన గ్రామస్థుల ఆత్మాభిమానం, భీమసింగి గ్రామ ప్రజలు నిధుల కొరతను సాకుగా చూపలేదు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, తమ సొంత ఖర్చులతో, శ్రమదానంతో పాఠశాల భవనానికి నూతన రూపునిచ్చారు. శిథిలమైన పాత రేకులను తొలగించి, వాటి స్థానంలో కొత్త సిమెంట్ రేకులను ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అధికారుల అలసత్వానికి చెంపపెట్టు లాంటిది. గ్రామస్థుల ఈ చర్య, తమ పిల్లల భవిష్యత్తు కోసం తాము ఎంత దూరమైనా వెళ్లగలమని చాటిచెప్పింది. ఇది కేవలం ఒక పాఠశాల భవనం మరమ్మత్తు మాత్రమే కాదు. ప్రభుత్వానికి బాధ్యతలను గుర్తుచేసే గొప్ప సందేశం. మిగిలిన భవనాల పరిస్థితి దయనీయం ఒక భవనానికి మరమ్మత్తులు చేసినప్పటికీ, పాఠశాలలో ఉన్న మరో రెండు భవనాల పరిస్థితి కూడా అంతే దయ నీయంగా ఉంది. ఆ భవనాల పైకప్పులు ఎప్పుడు కూలిపోతాయో తెలియని స్థితిలో ఉన్నాయి. వర్షాకాలంలో పైకప్పుల నుండి నీరు

కారుతూ, విద్యార్థులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రెండు భవనాలకు కూడా తక్షణమే మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం కళ్ళు తెరిచి, తక్షణమే స్పందించి ఈ భవనాలకు మరమ్మత్తులు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. నూతన భవనం, విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరో కొత్త భవనాన్ని మంజూరు చేయాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. విద్యార్థులకు సురక్షితమైన సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఈ విషయంలో మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని, భీమసింగి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి. గ్రామస్థులు చేసిన పనిని స్ఫూర్తిగా తీసుకుని, మిగిలిన భవనాల మరమ్మత్తులకు, నూతన భవన నిర్మాణానికి వెంటనే కృషి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఒక పాఠశాల భవనం కోసం గ్రామస్థులే డబ్బులు సమకూర్చుకుని, శ్రమదానంతో రేకులు ఏర్పాటు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి గొప్ప ఉదాహరణ. పాలకులు, అధికారులు ఇప్పటికైనా సిగ్గుపడి తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

బాబు షూరిటీ మోసం గ్యారంటీ సమావేశం విజయవంతం చేద్దాం

జీకే వీధి మండల అధ్యక్షులు, ఎంపీపీలు పిలుపు

విశాలాంధ్ర-జీకే వీధి : సోమవారం మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు కళ్యాణ మండపంలో వీధి లైట్ల పంపిణీ కార్యక్రమం అనంతరం" బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ" మండల స్థాయి సమావేశం జరగనుందని వైసిపి మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, ఎంపీపీ బోయిన కుమారి తెలిపారు. పాడేరు శాసనసభ్యులు, వైసిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు పాల్గొనున్నారన్నారు. మండలంలో ఉన్న ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ రాష్ట్ర మరియు జిల్లా నియోజకవర్గ అనుబంధ విభాగాల నాయకులు నూతన మండల కమిటీ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు విధిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు వంతల అరుణ్‌కుమార్ పార్టీ ఉపాధ్యక్షులు రీమేల బాలకృష్ణ ప్రధాన కార్యదర్శులు వంతల చంటిబాబు, పాంగి చందర్‌రావు, కో-ఆప్షన్ షేక్ దావీదు, నారాయణ, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సూర్య పీఠంలో హోమాలు

విశాలాంధ్ర-బెలగాం : శ్రీ సూర్య పీఠంలో సప్త సూర్య నమస్కారములు సౌర హోమం, సుదర్శన హోమం, భాగ్య సూక్త, మేధాసూక్త, సర్పసూక్త, నీళా సూక్త, సూర్య అథర్వ శీర్ష హెూమము ఆదిత్య పంచాయతన క్షీరాభిషేకం మరియు మిత్ర రవి సూర్య భాను ఖగ పూష హిరణ్యగర్భ మరీచి ఆదిత్య సావిత్ర అర్క భాస్కర దేవతలకు పూజలు జరిగాయి. నవనాగ అర్చన మహాసౌర, నవగ్రహ హెూమములు విశ్వశాంతి మంత్ర హోమాలు బ్రహ్మశ్రీ శ్రీ వేమకోటి నరహరి శాస్త్రి అధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో వేమకోటి వివేకానంద్, జా.సూ.శర్మ, దా.ఉమా శర్మ, మా.ఆదిత్య శర్మ, హర్ష శర్మ, కేశవ శర్మ, సంతోష్ శర్మ, దివాకర శర్మ, టి.ఆర్.కె శర్మ, ధరణీ శర్మ వైదిక సహకారం అందించారు.

విద్యార్థికి లక్ష్య సాధన అవసరం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : విద్యార్థి దశలోనే ప్రతి విద్యార్థి విద్యార్థిని తమ తమ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం శ్రమించాలని అప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని రూరల్ ఎస్సై సంతోషి అన్నారు. మండలంలోని సురేష్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులతో ఆమె ఆదివారం ముఖాముఖి నిర్వ హించారు. కుటుంబానికి, తల్లిదండ్రులకు దూరంగా ఉండి విద్య నేర్చుకునేందుకు ఎంతో శ్రమిస్తున్న ప్రతి విద్యార్థి తన విద్యార్థి దశను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంచి పౌష్టికాహారం తీసుకుని విద్యాబుద్ధులు నేర్చుకోవాలని, చెడు మార్గంలో ప్రయాణించడం, చెడు వ్యసనాలు బానిసవ్వడం మంచిది కాదని, చెడు స్నేహం కూడా ఎంతో ప్రమాదకరమని విద్యార్థులకు హితబోధ చేశారు. బాల్యం నుంచే ప్రతి ఒక్కరికి తమ తమ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. పోలీస్ శాఖ పట్ల స్నేహభావంతో మెలగాలని సమాజంలో ఎక్కడైనా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. నేటి యువతే రేపటి దేశానికి ఎంతో కీలకమని ఈ విషయాన్ని గమనించి ఆసక్తి గల రంగాల్లో ప్రతిభ చూపి విజయాలు సాధించాలని కోరారు. విద్యార్థి దశలో ఉన్న బాలికలు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని, గుడ్ టచ్... బ్యాడ్ టచ్ పై ప్రతి బాలిక అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత వ్యక్తులతో మాట్లాడడం మంచిది కాదని, దీని మూలంగా నేరాలు జరిగే అవకాశం ఉందన్నారు. కౌమార దశ ఎంతో కీలకమని ఈ దశలో తల్లితండ్రుల, గురువుల మాటలను ఆచరణలోకి తీసుకోవాలని, సాధ్యమైనంతవరకు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం పాఠశాల యాజమాన్యంతో మాట్లాడుతూ హాస్టల్లో ఉండి చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక నిఘ ఉంచాలని, అనుమానిత వ్యక్తులు అపరిచిత వ్యక్తులను పరిసర ప్రాంతాల్లోకి రానివద్దని తెలిపారు.

ఏడాది పరిపాలనపై అన్ని వర్గాల్లో ఆనందం

బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర - సీతానగరం : టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకివచ్చిన ఏడాది కాలంలో రాష్ట్రంలో ఎన్నడూ జరగని అభివృద్ధి జరిగిందని, అన్నివర్గాల ప్రజలు ఎంతో ఆనందంతో ఉన్నారని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు. బుధవారంనాడు మండలంలోని అప్పయ్యపేట గ్రామంలో టీడీపీనేత సబ్బాన శ్రీనివాసరావు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో తల్లికి వందనం, మహిళలకు మూడువంట గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, ఈనెల 15నుండి మహిళలకు ఫ్రీ బస్ పథకాల పట్ల అన్ని వర్గాల ప్రజలు ఎంతో ఆనందంతో ఉన్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం దృష్టి సారిస్తున్నారని తెలిపారు. బొబ్బిలి పార్వతీపురం నియోజకవర్గాలలో కూడా పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్ల నిర్మాణం పెద్ద ఎత్తున జరిగిందన్నారు. టీడీపీ నేతలు పెంట సత్యంనాయుడు, రౌతువేణుగోపాలనాయుడు, దామినేని భానుప్రసాద్, జొన్నాడ తేరేజమ్మ గరికయ్య, కె .అరవింద్ కుమార్, బుడితి శ్రీనివాసరావు, సబ్బాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వితంతువుల్లో ఆనందం... ప్రభుత్వంపై హర్షం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ప్రతి నెల క్రమం తప్పకుండా ఒకటో తేదీన అర్హుల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పెన్షన్ కార్యక్రమం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వితంతువులుగా ఉన్న మహిళలకు కూడా వర్తింప చేయడం వారిలో ఆనందం నెలకొంది. అనేక కుటుంబాల్లో ఇంటి పెద్దను కోల్పోయి ఆయా మహిళలు ఆర్థిక ఇబ్బందుల్లో కాలం గడుపుతున్న ఈ తరుణంలో చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో వృద్ధ వితంతు మహిళలు కళ్ళల్లో ఆనందం కనిపిస్తుంది. పౌచ్ కింద మండలానికి 132 పింఛన్లు మంజూరయ్యాయి. ఈ పెన్షన్ల పంపిణీ ప్రక్రియ కూడా సజావుగా జరిగింది. పెన్షన్ నగదును కూటమి నాయకులతో కలిసి అధికార యంత్రాంగం అర్హులైన వితంతు మహిళలకు అందించే క్రమంలో ప్రతి ఒక్కరి కళ్ళల్లో ఆనందంతో పాటు కన్నీళ్లు కనిపించాయి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు కూటమి ప్రభుత్వం ఎంతో కొండంత అండగా నిలుస్తుందని, ఆ మహిళలు భావోద్వేగానికి లోనయ్యారు. వయసుపైబడి ఉన్న తమ జీవిత భాగస్వామి అకాల మరణం చెందడం ఆయా కుటుంబంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ పరిస్థితుల్లో ప్రతీ నెల ప్రభుత్వం వితంతు పెన్షన్ ఇంటివద్దకే తెచ్చివ్వడం ఎప్పుడూ మర్చిపోలేమని తమ జీవితకాలమంతా కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని మహిళలు హామీ ఇస్తున్నారు. మండలం లోని నర్సిపురం, తాళ్లబురిడి, పెదబొండపల్లి, ఎంఆర్ నగరం, సూడిగాం తదితర పంచాయతీలు అయితే పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి నేతలు హాజరై వితంతు మహిళలకు ప్రత్యేక గౌరవిస్తూ వారిని నమస్కరిస్తూ ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్ సొమ్మును అందజేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో వితంతు పెన్షన్ పొందాలంటే ఎన్నో నిబంధనలు ఉండేవని ఇప్పుడు కూటమిలో మాత్రం అవేవీ లేవని మహిళలు గుర్తు చేస్తున్నారు.

అన్నదాత సుఖీభవ పథకంపై రైతులు, నాయకులు, కార్యకర్తలు హర్షం

విశాలాంధ్ర-సీతానగరం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలలో అమలులో భాగంగా శనివారం నాడు ప్రారంభించిన అన్నదాత సుఖీభవ పథకంపై రైతులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని మండల టిడిపి నాయకులు పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు తెలిపారు. ఆదివారంనాడు జోగంపేటలో టిడిపి సీనియర్ కార్యకర్త బొమ్మినాయిని లక్ష్మణరావు ఇంటివద్ద విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. పార్టీలకు రాజకీయాలకు అతీతంగా అర్హులైన రైతులందరికీ సరైన సమయంలో రైతుకు ఉపయోగపడే విధంగా అన్నదాత సుఖీభవ పథకంబి పిఎం కిసాన్ పథకాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దీంతోపాటు సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, పెన్షన్ల పెంపు, ఈ నెల 15 నుండి మహిళలకు ఫ్రీబస్ సంక్షేమ పథకాలు అమలతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు పెద్ద ఎత్తున టిడిపి ఉమ్మడి ప్రభుత్వంలో అమలు జరుగుతున్నాయని తెలిపారు. ఏడాది పరిపాలనపై అన్ని వర్గాల్లో ఎంతో ఆనందం కనిపిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు అరవింద్ కుమార్, బుడితి శ్రీనివాసరావు, తేలు చంద్ర శేఖర్,బూరాడ చిరంజీవి, తెంటు రామారావు, గుణుపూరు అన్నం నాయుడు, బలగ శ్రీనివాసరావు, పైల నాగభూషణరావు, మరిశర్ల సంజీవి నాయుడు,బొమ్మినాయిని లక్ష్మణరావుగంగమ్మ, పోల వెంకట నాయుడు,శ్రీనివాసర,ఎం రామకృష్ణ, జనసేన నాయకులు కళ్యంపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు కామ్రేడ్ సున్నం రాజయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

విశాలాంధ్ర-చింతూరు : కామ్రేడ్ సున్న రాజయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు ఎర్రం శెట్టి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శ్యామల వెంకటరెడ్డి భవనంలో మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య 5వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు మాజీ జెడ్పిటిసి ముర్రం రంగమ్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఎర్రం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజయ్య లేని లోటు ఈ నియోజకవర్గ ప్రజలు అలానే ఉద్యమానికి లోటు అలానే ఉమ్మడిగా ఉన్నప్పుడు భద్రాచలంలో స్నేహపూర్వకంగా ఉండి ఉద్యమాలు నడిపే వాళ్ళమని అన్నారు. ఈ వర్ధంతి సమావేశంలో ముఖ్యఅతిదిగా జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ... రాజయ్య భౌతికంగా మనకు దూరం అయినా మనం చేస్తున్నటువంటి ప్రజా పోరాటాల్లో ఎప్పుడు మన వెన్నంటే ఉన్నారని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని అన్నారు. తన హయాంలో చేసినటువంటి భూ ఉద్యమాలు, ఏజెన్సీ గ్రామాలకు రోడ్లు మరియు పాఠశాలలు మండల కేంద్రాల్లో ఆసుపత్రులు, తునికి ఆకు పోరాటాలు, వెదురు కార్మికుల పోరాటాలు, గిరిజన చట్టాలపై రాజీలేని పోరాటం, పోలవరం ఉద్యమం లాంటివి మరపురాని ఘట్టాలని అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ఎటువంటి గర్వం లేని మనిషిగా ఆప్యాయంగా ,అనురాగంగా, ఎదుట వ్యక్తులను నొప్పించక ప్రజా సమస్యలే తన ఎజెండాగా ముందుకు సాగిన అమరజీవి కామ్రేడ్ రాజయ్య జ్ఞాపకాలు మరువలేమని అన్నారు. రానున్న కాలంలో రాజన్న ఆశయ సాధన కోసం ఈ ప్రాంత ప్రజల సమస్యలైన పోలవరం పరిహార ఉద్యమం, పునరావాస కాలనీల సమస్యలపై పోరాటం, గిరిజన చట్టాల సాధన కోసం అంకుటిత దీక్షతో ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు వెంకట్. లోతా రామారావు. మట్ల వాణిశ్రీ. జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్. ఎంపీటీసీ వేక రాజ్ కుమార్. మండల నాయకులు పోడియం లక్ష్మణ్. కారం సుబ్బారావు. కారం నగేష్.మడకం చిన్నయ్య. చింత రాంబాబు. వేక లెనిన్ పల్లపు పెద్ద రాములు. తెప్పల లక్ష్మయ్య. కారం కొండయ్య. తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని సున్నంవారిగూడెంలో మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య 5వ వర్ధంతి సందర్భంగా స్తూపం వద్ద వారి కుటుంబసభ్యులు,పార్టీ నాయకత్వం, కార్యకర్తలు, అభిమానుల మధ్య రాజయ్య సతీమణి చుక్కమ్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజయ్య తల్లి కన్నమ్మ, అత్తయ్య వీరమ్మ, కుమార్తె లక్ష్మీ,స్వరాజ్యం,కుమారులు చంద్రరావు, సీతారామరాజులు కొబ్బరికాయలు కొట్టి నివాళులు అర్పించారు. మండల సీనియర్ నాయకులు ఆసు లక్ష్మయ్య జెండా ఎగరవేసి నివాళులర్పించిన తదనంతరం జరిగినటు వంటి వర్ధంతి

సభలో ముఖ్యఅతిదిగా జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ... రాజయ్య భౌతికంగా మనకు దూరం అయినా మనం చేస్తున్నటువంటి ప్రజా పోరాటాల్లో ఎప్పుడు మన వెన్నంటే ఉన్నారని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని అన్నారు. తన హయంలో చేసినటువంటి భూ ఉద్యమాలు, ఏజెన్సీ గ్రామాలకు రోడ్లు మరియు పాఠశాలలు మండల కేంద్రాల్లో ఆసుపత్రులు, తునికి ఆకు పోరాటాలు, వెదురు కార్మికుల పోరాటాలు, గిరిజన చట్టాలపై రాజీలేని పోరాటం, పోలవరం ఉద్యమం లాంటివి మరపురాని ఘట్టాలని అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ఎటువంటి గర్వం లేని మనిషిగా ఆప్యాయంగా ,అనురాగంగా, ఎదుట వ్యక్తులను నొప్పించక ప్రజా సమస్యలే తన ఎజెండాగా ముందుకు సాగిన అమరజీవి కామ్రేడ్ రాజయ్య గారి జ్ఞాపకాలు మరువలేమని అన్నారు. రానున్న కాలంలో రాజన్న ఆశయ సాధన కోసం ఈ ప్రాంత ప్రజల సమస్యలైన పోలవరం పరిహార ఉద్యమం, పునరావాస కాలనీల సమస్యలపై పోరాటం, గిరిజన చట్టాల సాధన కోసం అంకుటిత దీక్షతో ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లోతా రామారావు, పల్లపు వెంకట్, సున్నం రాజులు, మేకల నాగేశ్వరరావు, బాబు బొర్రయ్య, సోయం చినబాబు, సున్నం రాజులు, ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపిటిసి పూనం ప్రదీప్ కుమార్, సర్పంచులు పెట్టి లక్ష్మి, ఇసంపల్లి వెంకటేశ్వరరావు, పద్మ, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, మండల కార్యవర్గ సభ్యులు పంకు సత్తిబాబు, కారం సుందరయ్య, సున్నం రంగమ్మ, మండల కమిటీ సభ్యులు పోడియం శ్రీరామమూర్తి, గుండుపూడి లక్ష్మణరావు, వడ్లది రమేష్, పులి బోజ్జి, చీరపు తాతబాబు, కారం సత్తిబాబు ,తుర్రం బాబురావు, తోడంరాజు సి ఐ టి యు జిల్లా నాయకురాలు రాజేశ్వరి, అచ్యుత రావు, సుబ్బారావు, ప్రకాష్, కాంతారావు, పద్మారావు, పండ వెంకటేష్, రాములమ్మ, లక్ష్మి, నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చోడవరంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం

విశాలాంధ్ర-ఎటపాక : సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని శనివారం ఎటపాక మండలం లోని చోడవరం సచివాలయంలో ఎటపాక సహకార సంఘం ఛైర్మన్ మాచినేని రాజేష్ సొసైటీ డైరెక్టర్లు పూసం రాఘవయ్య,రాసాల నరసింహారావు అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా సచివాలయంలో సొసైటీ ఛైర్మన్‌గా మాచినేని రాజేష్ బాధ్యతలు స్వీకారించారు.అనంతరం సొసైటీ ఛైర్మన్ రాజేష్ వ్యవసాయ అధికారి రమేష్, తహశీల్దార్ సుబ్బారావు, వైస్ ఎంపిపి మంగేశ్వరరావు,అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ చేతులు మీదుగా రైతులకు చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన సొసైటీ ఛైర్మన్ మాట్లాడారు.రాష్ట్రంలో అర్హులైన ఒక్కో రైతుకు రాష్ట్రం తరుపున రూ.5 వేలు, కేంద్రం వాటా 2 వేలు కలిపి మొత్తం రూ.7 ' వేల రూపాయలు అన్నదాత సుఖీభవ'పథకం ద్వారా రైతుల ఖాతాల్లో కూటమి ప్రభుత్వం జమ చేస్తుంది.కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం.పెన్షన్లు వెయ్యి రూపాయలు పెంచి 4 వేల రూపాయలు అందిస్తున్నాము, తల్లికి వందనము పథకం క్రింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి పథకం అందించాము.ఆగస్టు 15 తర్వాత మహిళలు కు ఉచిత బస్సు సదుపాయం మహిళలుకు కల్పిస్తున్నాము.అనంతరం వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వరరావు,అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగిస్తోంది.గత ప్రభుత్వం లో రైతులను గాలికి వదిలేసింది. కూటమి ప్రభుత్వం రైతుల ఖాతాల్లో మొదటి విడతగా 5 వేలు,కేంద్రం 2 వేలు కలుపుకొని 7 వేల రూపాయలు జమచేసి రైతులును ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతి, స్థానిక ఎంపిటిసి కృష్ణకుమారి, గౌమ్ముకొత్తగూడెం ఎంపిటిసి పాయం దేవి, బిజెపి మండల అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్, జనసేన మండల అధ్యక్షులు మారాసు గంగాధర్, టిడిపి ఎస్టీ సెల్ నాయకులు పెనుబల్లి సాయి బాబు, సొసైటీ సీఈఓ దొంతు నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి చందు, నలజాల శ్రీకాంత్,కీలారీ వెంకటేశ్వర్లు, ఏలూరి వెంకన్న, మార్కెటింగ్ కమిటీ మెంబర్ జయమ్మ,మూడే సతీష్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌దారులు అదృష్టవంతులు

తెదేపా చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద్

విశాలాంధ్ర చింతపల్లి : అర్హత కలిగిన ఎంతోమంది (వితంతువులు, వికలాంగులు వృద్ధులు) లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ నూతనంగా అందుకుంటున్న లబ్ధిదారులు అదృష్టవంతులని తెదేపా చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలో వితంతువుగా మారిన ఎంతోమందికి, అదేవిధంగా 60ఏళ్ళు నిండిన వృద్ధులు, వికలాంగులకు నూతనంగా సామాజిక పెన్షన్లను ప్రభుత్వం మంజూరు చేయడం అదృష్టం అన్నారు. ఇటువంటి మంచి పథకానికి శ్రీకారం చుట్టడమే కాకుండా కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ఒక్కొక్క లబ్ధిదారునికి 4వేల రూపాయలు చొప్పున అందజేయడం సంతోషకరమన్నారు. అదే క్రమంలో వికలాంగులకు 6000 అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు ఇటువంటి ఆదర్శవంతమైన ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడూ దీవిస్తారని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లోను కూటమి పార్టీలకు చెందిన అభ్యర్థులే విజయం సాధిస్తారని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీకి చెందిన పీసా కమిటీ మండల అధ్యక్షుడు దూరి రామకృష్ణ, తెదేపా నాయకుడు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమౌతున్న ప్రభుత్వ స్థలాలు, ఆస్తులను పరిరక్షించండి

జనసేన నాయకుడు వీరేంద్రకుమార్

విశాలాంధ్ర-చింతపల్లి : అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ స్థలాలను, ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ఆయా శాఖల అధికారులపై ఉందని జనసేన పార్టీ నాయకుడు సుర్ల వీరేంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చరిత్ర కలిగిన చింతపల్లిలో డైరీ ఫారం, సిల్క్ ఫారం, ఆర్ అండ్ బి, జిల్లా పరిషత్ అతిథిగృహం, పాల శీతలీకరణ కేంద్రం, సెరికల్చరికి చెందిన టస్సార్, ఐటిడిఏ, ఆర్ అండ్ బీ, రెవెన్యూ, ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రభుత్వానికి చెందిన స్థలాలతో పాటు మరిన్ని ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నా యన్నారు. వాటిని రక్షించుకోవలసిన బాధ్యత ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులపై ఉన్నారు. గతంలో ఒక వెలుగు వెలిగిన ఈ ప్రభుత్వ కార్యాలయాలన్నీ నేడు ఆయా శాఖల ఉదాసీన వైఖరి వలన ఆక్రమణదారులకు అడ్డాగా మారాయన్నారు. ఆ స్థలాలను పరిరక్షించు కోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

జూనియర్ కళాశాలల జిల్లా అధ్యక్షులుగా కృష్ణ

విశాలాంధ్ర-రంపచోదవరం : అల్లూరి సీతారామరాజు జిల్లా జూనియర్ కళాశాలల లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కలిముకోట కృష్ణను జిల్లా జూనియర్ జూనియర్ కాలేజ్‌ల లెక్చలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా లెక్చలేర్లు సమావేశమై అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన లెక్చలేర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా జిల్లాలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల లెక్చరర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కలింకోట కృష్ణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చలర్ సమస్యలు పరిష్కరించే విధంగా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమస్య అయినా నా దృష్టికి వచ్చిన ఎడల వెంటనే స్పందించి సమస్య లు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా అసోసియేషన్ డివిజన్ ప్రెసిడెంట్ గా రవి, కార్యదర్శిగా జి ఈశ్వర కృప, కోశాధికారిగా యన్. సాయి రమణను ఎన్నుకొన్నారు. అదేవిధంగా అబ్జర్వర్ గా యన్‌వివి ఆదిత్య, డాక్టర్ మురళి ఈ కార్యక్రమంలో మురళి తదితరులు పాల్గొన్నారు.

చింతాడ సత్యనారాయణను టిడిపి నాయకులు పరామర్శ

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని అప్పయ్య పేట గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త చింతాడ సత్యనారాయణ గుండె ఆపరేషన్ చేసుకోవడంతో ఆదివారం నాడు మండలంలోని టిడిపి నాయకులు పరామర్శ చేశారు. త్వరగా కోలుకోవాలని వారంతా తెలిపారు. నిర్మాణం పెద్ద ఎత్తున జరిగిందన్నారు. టీడీపీ నేతలు పెంట సత్యంనాయుడు, రౌతువేణుగోపాలనాయుడు, దామినేని భానుప్రసాద్,జొన్నాడ తేరేజమ్మ గరికయ్య, కంకణాలపల్లి అరవింద్ కుమార్, బుడితి శ్రీనివాసరావు, సబ్బాన శ్రీనివాసరావు, ఇజ్జాడ రాంబాబు, గోర్జి శంకరరావు, సబ్బాన గోపాల్,చినరాయుడు, చింతాడ రవి, సబ్బాన సత్యనారాయణ, మర్రాపు సతీష్, సతీష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అప్పయ్యపేట జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలను ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది నిర్వహించారు.వాహనాల తనిఖీచేసి వాహనదారు లకు, ప్రజలకు రహదారి భద్రత నియమాలపై, ప్రస్తుతం జరుగుతున్నటువంటి సైబర్ నేరములు గూర్చి అవగాహన కల్పించారు. యువత మాదక ద్రవ్యాల బారిన ఎక్కువ పడటం వల్ల వాటి నివారణ చర్యలకు తీసుకోవలసిన జాగ్రత్తలు, 1930 యొక్క ప్రాముఖ్యత వివరించారు. అదే విధంగా మహిళల పట్ల జరుగుతున్న నేరాలు నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన పెంచారు కల్పించారు. ఈ కార్యక్రమంలో సీతానగరం అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ డి.లక్ష్మణరావు, హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరావు, కానిస్టేబుల్ నరేంద్ర బాబు, సురేష్ పాల్గొన్నారు.

జనసేన కార్యాలయానికి భూమి పూజ

విశాలాంధ్ర-కూనవరం : కూనవరం మండలం టేకులబోరులో తహసిల్దార్ కార్యాలయం ఎదుట జనసేన పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి ఆ పార్టీ వైస్ ఎంపీపీ బందారు సాంబశివ ఆదివారం భూమి పూజ చేశారు. పార్టీ ఆవిర్భవించి ఇంత కాలమైనప్పటికీ పార్టీ సమావేశాలు నిర్వహించుకోవడానికి సొంత భవనం లేకపోవడంతో కార్యకర్తలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి సొంత భవన నిర్మాణం చేసుకునేందుకు తీర్మానించామని ఆయన అన్నారు. భవన నిర్మాణం పూర్తి కాగానే పార్టీ బలోపేతానికి మరింత ఉత్సాహంగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ లంబు శ్రీనివాసరావు తెలుగుదేశం నాయకులు పారి సోమయ్య, బిజెపి నాయకులు నోముల రామారావు, యాలం శ్రీకాంత్ గండికోట పండు కొట్టే దీపక్ కుంజా అనిల్ నాగేంద్ర రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

లైన్స్ ఇంటర్నేషనల్ సమావేశంలో పాల్గొన్న డాక్టర్ చలపతిరావు

విశాలాంధ్ర-పార్వతీపురం : విశాఖపట్నంలో ఆదివారం నాడు జరిగిన లైన్స్ ఇంటర్నేషనల్ 45వ డిస్ట్రిక్ట్ కేబినెట్ ఇన్స్టాల్లలో పార్వతీపురం లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చింతల చలపతిరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లయన్ పి సుభాష్ బాబు ఇంటర్నేషనల్ డైరెక్టర్ పాల్గొనగా,డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డి సూర్య ప్రకాష్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పలువురు లయన్స్ క్లబ్ లో వివిధ హెూదాల్లో ఉన్నవారు పాల్గొన్నారు.